# EAMCET 2013 Medical Question paper

**Hall Ticket Number**

(To be filled in by the candidate)

B

S. No. ______________

# Booklet Code: B

Signature of the Invigilator

**INSTRUCTIONS TO THE CANDIDATES**
**(Read the Instructions carefully before Answering)**

1. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you along with Question Paper Booklet. Please read and follow the instructions on the OMR Sheet for marking the responses and also the required data.
2. Candidates should write the Hall Ticket Number only in the space provided on this page and OMR Sheet. Do not Write the Hall ticket number anywhere else.
3. **Immediately on opening the Question Paper Booklet by tearing off the paper seal please check for (i) The same booklet code (A/B/C/D) on each page, (ii) Serial number of the questions (1—160), (iii) The number of pages and (iv) Correct Printing.** In case of any defect, please report to the invigilator and ask for replacement with same booklet code within five minutes from the commencement of the test.
4. Electronic gadgets like Cell Phone, Pager, Calculator, Electronic watches and Mathematical/Log Tables are not permitted into the examination hall.
5. Darken the appropriate circles of 1, 2, 3 or 4 in the OMR sheet corresponding to correct or the most appropriate answer to the concerned question number in the sheet. Darkening of more than one circle against any question automatically gets invalidated.
6. Rough work should be done only in the space provided for this purpose in the Question Paper Booklet.
7. Once the candidate enters the Examination Hall, he/she shall not be permitted to leave the Hall till the end of the Examination.
8. Ensure that the Invigilator puts his/her signature in the space provided on Question Paper Booklet and OMR Answer Sheet. Candidate should sign in the space provided on the OMR Answer Sheet and filled in application form.
9. The candidate should write the Question Paper Booklet number, OMR Answer Sheet number, sign in the space provided in the Nominal Rolls and affix the left-hand thumb impression in the nominal rolls and filled in application form.
10. Return the OMR Answer Sheet to the Invigilator before leaving the examination hall. Failure to return the OMR is liable for criminal action. The Question Paper Booklet shall be taken away by the candidate and should be preserved till the declaration of results.
11. Filled-in application form shall be submitted to the invigilator in the examination hall. (Enclose attested copy of Caste Certificate in case of SC/ST candidates only).

This booklet consists of 61 Pages for 160 questions + 2 Pages of Rough Work + 1 Title Page i.e. Total 64 Pages.

SEAL

Time : 3 Hours **B** Marks : 160

**Instructions :**

(i) Each question carries *one* mark.
ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with blue/black ball point pen the corresponding digit 1, 2, 3 or 4 in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.
దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1, 2, 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల పేటికను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

## BOTANY

1. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) $G_2$ phase | (I) Fusion of microtubules to form spindle apparatus |
| (B) Prometaphase | (II) Production of energy required for spindle formation |
| (C) Anaphase | (III) Recombination of genetic material |
| (D) Pachytene | (IV) Contraction of tubulin proteins |
| | (V) Reappearance of plasmosome |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) $G_2$ దశ | (I) సూక్ష్మనాళికలు కలిసి కండె పరికరం ఏర్పడటం |
| (B) ప్రథమ మధ్యస్థ దశ | (II) కండె పరికరం తయారీకి అవసరమయ్యే శక్తి ఉత్పత్తి |
| (C) చలన దశ | (III) జన్యు పదార్థ పునఃసంయోజనం |
| (D) పాకిటీన్ | (IV) ట్యూబిలిన్ ప్రోటీన్‌లు సంకోచం చెందడం |
| | (V) ప్లాస్మోసోమ్‌లు తిరిగి ప్రత్యక్షమగుట |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (IV) | (II) | (III) |
| (2) | (II) | (IV) | (I) | (V) |
| (3) | (V) | (I) | (IV) | (II) |
| (4) | (II) | (I) | (IV) | (III) |

**Rough Work**

**B**

2. In a DNA fragment, there are 8 turns, with 40% of the bases are cytosine. What would be the total number of hydrogen bonds present in this DNA fragment ?
ఒక DNA ఖండితంలో 8 కుండలాలు, క్షారాలలో 40% సైటోసిన్‌లు కలవు. ఈ DNA ఖండితంలో మొత్తం ఎన్ని హైడ్రోజన్ బంధాలు ఉంటాయి?

(1) 96 (2) 192 (3) 224 (4) 60

---

3. The cell organelle bounded by single unit membrane which was first reported by Rhodin is involved in the following reaction :
(1) conversion of serine to hydroxypyruvate
(2) conversion of glycine to serine
(3) conversion of glycerate to PGA
(4) formation of glycolate from phosphoglycolate

రోడిన్ మొట్టమొదట కనిపెట్టిన ఏక ప్రమాణత్వచం గల కణాంగం ఈ క్రింది ఏ చర్యలో పాల్గొంటుంది?
(1) సెరీన్ హైడ్రాక్సీపైరువేట్‌గా మారడం
(2) గ్లైసిన్ సెరీన్‌గా మారడం
(3) గ్లిసరేట్ PGAగా మారడం
(4) ఫాస్ఫోగ్లైకోలేట్ నుండి గ్లైకోలేట్ తయారవడం

---

4. Identify the correct pair of statements from the following
(I) Pericycle of dicot root parenchymatous but sclerenchymatous in mature monocot root.
(II) Pericycle cells of both dicot and monocot roots actively divide to produce lateral roots during secondary growth.
(III) All cells of endodermis are passage cells in dicot root.
(IV) Xylem always produced in a centripetal manner in the roots of fruit bearing plants.

ఈ క్రిందివాటి నుంచి సరైన వ్యాఖ్యల జోడీని గుర్తించుము
(I) ద్విదళ బీజ వేరు నందలి పరిచక్రం మృదు కణజాలయుతం కాగా ముదిరిన ఏకదళ వేరులోనిది దృఢకణజాలయుతం
(II) ద్విదళ బీజ, ఏకదళ బీజాల రెండింటి వేళ్ళలో పరిచక్ర కణాలు క్రియాశీలంగా విభజనలు పొందుతూ, ద్వితీయ వృద్ధినందు పార్శ్వ వేళ్ళను ఏర్పరుస్తాయి
(III) ద్విదళ బీజాల వేరులో అంతశ్చర్మ కణాలన్నీ వాహక కణాలే
(IV) ఫలయుత మొక్కల వేళ్ళ దారువు ఎప్పుడూ కేంద్రాభిసార పద్ధతిలో ఏర్పడుతుంది.

The correct answer is
ఇది సరియైన జవాబు

(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (II) (4) (I), (IV)

---

**Rough Work**

B

5. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Tyloses | (I) Coenocytic |
| (B) Periderm | (II) Adaxial epidermis |
| (C) Motor cells | (III) Complementary cells |
| (D) Laticifers | (IV) Heart wood |
| | (V) Conjunctive tissue |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) టైలోసిస్‌లు | (I) బహు కేంద్రక స్థితి |
| (B) పరిచర్మం | (II) అభ్యక్ష బాహ్యచర్మం |
| (C) మోటార్ కణాలు | (III) సంపూరక కణాలు |
| (D) లాటిసిఫెర్‌లు | (IV) అంతర్దారువు |
| | (V) సంశ్లేషక కణజాలం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (II) | (I) | (V) |
| (2) | (II) | (V) | (I) | (III) |
| (3) | (IV) | (III) | (II) | (I) |
| (4) | (IV) | (I) | (III) | (V) |

6. Collocytes which provide mechanical strength to the plants are present in collenchyma

(1) Dicotyledonous root
(2) Dicotyledonous stem
(3) Monocotyledonous leaf
(4) Monocotyledonous stem

మొక్కలకు యాంత్రిక బలాన్ని ఇచ్చే 'కొల్లోసైట్స్' దీనిలో ఉంటాయి

(1) ద్విదళ బీజాల వేరు
(2) ద్విదళ బీజాల కాండం
(3) ఏకదళ బీజాల పత్రం
(4) ఏకదళ బీజాల కాండం

**Rough Work**

7. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) A.G. Tansley | (I) Classified plant communities |
| (B) Warming | (II) "Structure and function of Nature" |
| (C) Odum | (III) Term—'Biosphere' |
| (D) Reiter | (IV) Term—'Ecology' |
| | (V) Term—'Ecosystem'. |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ఎ.జి. టాన్‌స్లే | (I) మొక్క సంఘాలను వర్గీకరించటం |
| (B) వార్మింగ్ | (II) "ప్రకృతి నిర్మాణం, విధులు" |
| (C) ఓడమ్ | (III) 'జీవావరణం'-పదం |
| (D) రీటర్ | (IV) 'ఆవరణ శాస్త్రం'-పదం |
| | (V) 'ఆవరణ వ్యవస్థ'-పదం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (I) | (II) | (IV) |
| (2) | (II) | (V) | (I) | (III) |
| (3) | (IV) | (III) | (V) | (II) |
| (4) | (IV) | (III) | (V) | (I) |

8. Entry of pollen tube into the ovule through chalaza was first discovered by Treub in a xerophyte. This plant is associated with a pair of characters given below

(I) Unisexual flowers
(II) Sessile flowers
(III) Centripetal arrangement of flowers
(IV) Bisexual flowers

కలాజా ద్వారా అండంలోకి పరాగనాళం ప్రవేశాన్ని ఒక ఎడారి మొక్కలో ట్రూబ్ మొట్టమొదటి సారిగా కనుగొన్నాడు. ఈ క్రింది వాటిలో ఏ లక్షణాల జత ఈ మొక్కకు సంబంధించినవి?

(I) ఏకలింగక పుష్పాలు
(II) వృంతరహిత పుష్పాలు
(III) కేంద్రాభిసార క్రమంలో పుష్పాల అమరిక
(IV) ద్విలింగక పుష్పాలు

The correct pair is

ఇది సరియైన జత

(1) (II), (III) (2) (III), (IV) (3) (II), (IV) (4) (I), (II)

**Rough Work**

9. Assume that blue flower of a plant is dominant character over the white. When a blue flowered plant is crossed with white flowered plant, the progeny showed 50% of plants with blue flowers and 50% of plants with white flowers. The genotypes of blue and white parents respectively are

నీలి రంగు పుష్పాలు తెల్లనిరంగు పుష్పాలపై బహిర్గత లక్షణం అని భావించండి. నీలిరంగు పుష్పాలు గల మొక్కను తెలుపు పుష్పాలు గల మొక్కతో సంకరణం చేయగా వచ్చిన సంతతిలో 50% మొక్కలు నీలి పుష్పాలనూ ఇంకో 50% మొక్కలు తెలుపు పుష్పాలనూ కలిగి ఉన్నాయి. నీలి మరియు తెలుపు పుష్పాలు గల జనక మొక్కల జన్యు రూపాలు వరసగా ఇలా ఉంటాయి

(1) Bb, bb (2) bb, bb (3) BB, Bb (4) BB, bb

---

10. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Turill | (I) Tissue culture |
| (B) Goethe | (II) Pollen grains |
| (C) Salisbury | (III) Nucleosome |
| (D) Oudet | (IV) Flower–a modified stem |
| | (V) Stomatal index |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) టరిల్ | (I) కణజాల వర్ధనం |
| (B) గోథే | (II) పరాగ రేణువులు |
| (C) సాలిస్‌బరి | (III) న్యూక్లియోసోమ్ |
| (D) ఔడెట్ | (IV) పుష్పం–మార్పుచెందిన కాండం |
| | (V) పత్రరంధ్ర సూచిక |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (I) | (IV) | (V) |
| (2) | (V) | (II) | (III) | (IV) |
| (3) | (IV) | (I) | (II) | (III) |
| (4) | (II) | (IV) | (V) | (III) |

**Rough Work**

11. Study the following lists

**List-I**

(A) Apices of underground branches store food material
(B) Underground branches grow obliquely upward from the axillary buds of nodes of the stem below the soil
(C) Aerial branches grow obliquely downwards and produce adventitious roots after touching the soil
(D) Weak stemmed plants have a cluster of leaves and roots at every node

**List-II**

(I) *Mentha*
(II) *Hydrocotyl*
(III) *Agave*
(IV) *Stachys*
(V) *Jasminum*

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

**జాబితా-I**

(A) భూగర్భ శాఖల కొనలలో ఆహార పదార్థాలు నిల్వ ఉంటాయి
(B) మృత్తిక లోపల ఉండే కాండం కణుపుల వద్ద గ్రీవపు మొగ్గల నుంచి భూగర్భ శాఖలు ఏర్పడి ఏట వాలుగా పైకి పెరుగుతాయి.
(C) వాయుగత శాఖలు ఏట వాలుగా క్రింది వైపు పెరిగి మృత్తికను తాకి అబ్బురపు వేళ్ళని ఉత్పత్తి చేస్తాయి
(D) బలహీన కాండపు మొక్కలు ప్రతి కణుపు వద్ద ఒక గుంపు పత్రాలను మరియు వేళ్ళని కలిగి ఉంటాయి

**జాబితా-II**

(I) మెంథా
(II) హైడ్రోకొటైల్
(III) అగేవ్
(IV) స్టాఖిస్
(V) జాస్మినమ్

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (V) | (I) | (III) |
| (2) | (III) | (IV) | (II) | (I) |
| (3) | (IV) | (V) | (III) | (II) |
| (4) | (IV) | (I) | (V) | (II) |

**Rough Work**

B

12. Identify the *wrong* statement

(1) Stipules in *Lathyrus* are persistent.

(2) Phyllotaxy in *Trillium* is alternate.

(3) Venation in *Caulophyllum* is parallel.

(4) Cauline leaves are found in *Cocos*.

సరికాని వ్యాఖ్యను గుర్తించండి

(1) లాథిరస్‌లో పత్రపుచ్ఛాలు దీర్ఘకాలికం

(2) ట్రిల్లియమ్‌లో పత్రవిన్యాసం ఏకాంతరం

(3) కాలోఫిల్లమ్‌లో ఈనెల వ్యాపనం సమాంతరం

(4) కోకాస్‌లో ప్రకాండ సంబంధ పత్రాలు ఉంటాయి

13. The type of inflorescence in a plant showing polygamous condition and lateral styles is

(1) Compound corymb
(2) Compound umbel
(3) Compound head
(4) Compound raceme

బహు లింగాశ్రయ స్థితి, పార్శ్వకీలాలు కలిగిన ఒక మొక్కలో ఉండే పుష్ప విన్యాసరకం

(1) సంయుక్త సమశిఖి
(2) సంయుక్త గుచ్ఛం
(3) సంయుక్త శీర్షవత్ విన్యాసం
(4) సంయుక్త అనిశ్చిత విన్యాసం

14. Identify the correct combination of characters found in *Cucurbita*.

(1) Free central placentation, synandry, divergent palmately reticulate venation

(2) Mesogamy, fusion of epicarp and thalamus to form rind of the fruit, seed germination epigeal

(3) Axile placentation, extrafloral nectaries, continuous collenchymatous hypodermal ring in stem

(4) Bicarpellary gynoecium, compound sieve plate, unilocular ovary

కుకుర్బిటాలో కనిపించే సరియైన లక్షణాల మేళవింపును గుర్తించండి

(1) స్వేచ్ఛాకేంద్ర అండన్యాసం, సంయుక్త కేసరావళి, అపసరిత హస్తాకార జాలాకార ఈనెల వ్యాపనం

(2) మధ్య సంయోగం, ఫలంపై బాహ్య ఫలకవచం పుష్పాసనంతో సంయుక్తమై పెచ్చువలె ఏర్పడటం, ఊర్ధ్వభూమిక విత్తన అంకురణ

(3) అక్షీయ అండన్యాసం, పుష్పేతర మకరంద గ్రంథులు, కాండంలోని అథఃశ్చర్మపు స్థూలకోణ కణజాలం అవిచ్ఛిన్న వలయం.

(4) ద్విఫలదళ అండకోశం, సంయుక్త చాలనీ ఫలకం, ఏకబిల అండాశయం

**Rough Work**

B

15. There are 25 flowers in an inflorescence of *Allium*. Each anther lobe of every stamen contains 60 pollen grains. What is the total number of Pollen grains produced in its inflorescence ?

ఆలియమ్ పుష్ప విన్యాసంలో 25 పుష్పాలున్నాయి. వాటి ప్రతి కేసరంలోని ప్రతి పరాగకోశ తమ్మెలో 60 పరాగ రేణువులు ఉంటే, ఆ పుష్ప విన్యాసంలో మొత్తం ఎన్ని పరాగ రేణువులు ఉత్పత్తి అవుతాయి?

(1) 4500 (2) 9000 (3) 18000 (4) 1500

16. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Aggregate fruitlets of berries appearing as a single fruit | (I) *Rubus* |
| (B) Achenes on the inner margins of receptacle | (II) *Artabotrys* |
| (C) Etaerio of drupes | (III) *Ficus* |
| (D) Etaerio of follicles | (IV) *Magnolia* |
| | (V) *Annona* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) చిరుమృదుఫలాలు సంకలితమై ఒకే ఫలంగా కన్పించడం | (I) రూబస్ |
| (B) పుష్ప విన్యాసవృంతం లోపలి అంచులలో అఖీన్‌లు ఉంటాయి | (II) ఆర్టాబోట్రిస్ |
| (C) టెంకగల ఫలాల పుంజం | (III) ఫైకస్ |
| (D) ఏక విదారక ఫలాల పుంజం | (IV) మాగ్నోలియా |
| | (V) అనోనా |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (III) | (I) | (IV) |
| (2) | (II) | (I) | (V) | (IV) |
| (3) | (II) | (IV) | (III) | (V) |
| (4) | (IV) | (III) | (I) | (II) |

17. Triple fusion was discovered in this plant possessing naked bulb, fleshy leaf bases and loculicidal capsule.

(1) *Lilium* (2) *Trillium* (3) *Aloe* (4) *Allium*

నగ్న లశునం, రసభరిత పత్ర పీఠాలు, కక్ష్యా విధారక గుళికగా ఉండే ఫలం గల ఈ మొక్కలో త్రిసంయోగాన్ని కనుగొన్నారు.

(1) లిలియమ్ (2) ట్రిల్లియమ్ (3) ఆలో (4) ఆలియమ్

**Rough Work**

18. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Bicarpellary unilocular | (I) *Hyoscyamus* |
| (B) Bicarpellary bilocular | (II) *Ulex* |
| (C) Multicarpellary multilocular | (III) *Scilla* |
| (D) Monocarpellary unilocular | (IV) *Citrus* |
| | (V) *Capsicum* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా I | జాబితా II |
|---|---|
| (A) ద్విఫలదళ ఏకబిలయుతం | (I) హైయోసయామస్ |
| (B) ద్విఫలదళ ద్విబిలయుతం | (II) యులెక్స్ |
| (C) బహుఫలదళ బహుబిలయుతం | (III) సిల్లా |
| (D) ఏకఫలదళ ఏకబిలయుతం | (IV) సిట్రస్ |
| | (V) కాప్సికమ్ |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (V) | (IV) | (I) |
| (2) | (IV) | (I) | (III) | (V) |
| (3) | (V) | (I) | (IV) | (II) |
| (4) | (V) | (III) | (I) | (II) |

19. Study the following and identify the correct pair of characters for *Physalis*.

(I) Petiole adnate with the stem
(II) Thalamus cup-shaped
(III) Seeds non-endospermic
(IV) Flowers hypogynous

ఈ క్రింది వానిని అధ్యయనం చేసి ఫైసాలిస్‌కు చెందిన సరియైన లక్షణాల జతను గుర్తించండి

(I) పత్రవృంతం కాండంతో ఆశ్లేషితం
(II) పుష్పాసనం గిన్నె ఆకారం
(III) అంకురచ్ఛద రహిత విత్తనాలు
(IV) పుష్పాలు అండకోశాధ స్థితం

The correct answer is
సరియైన సమాధానం

(1) (I), (IV)
(2) (II), (IV)
(3) (III), (IV)
(4) (II), (III)

Rough Work

20. Identify the correct pairs from the following

(I) Pusa moti of bajra — Mass selection
(II) IR-8 of Rice — Clonal selection
(III) TMV-3 of Groundnut — Pureline selection
(IV) Aruna variety of Castor — Polyploidy breeding

ఈ క్రింది వాటిలో సరియైన జతలను గుర్తించండి :

(I) సజ్జ పూసామోతి — విశాల వరణం
(II) వరి IR-8 — క్లోనల్ వరణం
(III) TMV-3 వేరుశనగ — శుద్ధ వంశక్రమ వరణం
(IV) అరుణ ఆముదం రకం — బహుస్థితిక ప్రజననం

The correct answer is

ఇది సరియైన సమాధానం :

(1) (III), (IV) (2) (I), (III) (3) (I), (IV) (4) (II), (III)

21. Which one of the following SCP organisms lack a membrane bound nucleus ?

(1) *Spirulina* (2) *Paecilomyces* (3) *Chlorella* (4) *Chaetomium*

ఈ క్రింది SCP జీవులలో దేనియందు త్వచయుత కేంద్రకం ఉండదు?

(1) స్పైరులినా (2) పెసిలోమైసిస్ (3) క్లోరెల్లా (4) కీటోమియమ్

22. Arrange the following in sequential order of their usage in recombinant DNA technology.

(I) Calcium chloride (II) DNA ligase
(III) Ethylene diamine tetra acetic acid (IV) Restriction endonuclease

రికాంబినెంట్ DNA టెక్నాలజీలో ఉపయోగపడే ఈ క్రింది వాటిని సరియైన వరసక్రమంలో అమర్చండి.

(I) కాల్షియమ్ క్లోరైడ్ (II) DNA లైగేజ్
(III) ఎథిలీన్‌డై అమైన్ టెట్రా అసిటిక్ ఆమ్లం (IV) రెస్ట్రిక్షన్ ఎండోన్యూక్లియేజ్

The correct answer is

ఇది సరియైన సమాధానం :

(1) (I) (IV) (III) (II)
(2) (IV) (I) (II) (III)
(3) (I) (IV) (II) (III)
(4) (IV) (III) (II) (I)

Rough Work

23. **Assertion (A)** : Application of cytokinins causes the opening of stomata.
**Reason (R)** : Cytokinins induce the influx of Potassium ions into guard cells.
The correct answer is
(1) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(2) (A) is true but (R) is false
(3) (A) is false but (R) is true
(4) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
నిశ్చితం (A) : సైటోకైనిన్‌లను వాడటం వలన పత్రరంధ్రాలు తెరుచుకొంటాయి.
కారణం (R) : సైటోకైనిన్‌లు రక్షక కణాలలోకి పొటాషియం అయానుల అంతర సంచయాన్ని ప్రేరేపిస్తాయి.
ఇది సరియైన జవాబు :
(1) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A)కు (R) సరియైన వివరణ కాదు
(2) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(3) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది
(4) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A)కు (R) సరియైన వివరణ

24. What is the amino acid sequence in the polypeptide segment translated from the mRNA base sequence of AGU-UUU-UCC-GGG-UCG ?
(1) Serine-Glycine-Serine-Phenyl alanine-Serine
(2) Serine-Phenyl alanine-Serine-Glycine-Serine
(3) Serine-Serine-Phenyl alanine-Glycine-Serine
(4) Phenyl alanine-Serine-Serine-Glycine-Serine
AGU-UUU-UCC-GGG-UCG క్షార క్రమత గల mRNA నుండి అనువాద ఫలితంగా ఏర్పడే పాలిపెప్టైడ్ ఖండితంలో గల అమైనో ఆమ్లాల క్రమత?
(1) సెరీన్-గ్లైసిన్-సెరీన్-ఫినైల్ అలనిన్-సెరీన్
(2) సెరీన్-ఫినైల్ అలనిన్-సెరీన్-గ్లైసిన్-సెరీన్
(3) సెరీన్-సెరీన్-ఫినైల్ అలనిన్-గ్లైసిన్-సెరీన్
(4) ఫినైల్ అలనిన్-సెరీన్-సెరీన్-గ్లైసిన్-సెరీన్

25. What is the ratio of ATP requirement for the fixation of 6 molecules of $CO_2$ in sugarcane and 5 molecules of $N_2$ in bean ?
చెరుకులో 6 అణువుల $CO_2$, బీన్స్‌లో 5 అణువుల $N_2$ స్థాపీకరణలకు అవసరమయ్యే ATPల నిష్పత్తి ఎంత?
(1) 5 : 16 (2) 3 : 16 (3) 5 : 8 (4) 3 : 8

**Rough Work**

B

26. Identify the correct pair of statements

(I) Lutein is an oxygenated hydrocarbon.

(II) Inhibition of bacteroid respiration by oxygen is referred to as 'Warburg effect'.

(III) Triplet code 'UAA' is called 'Amber'.

(IV) Delay of senescence by cytokinins is known as 'Richmond-Lang effect'.

సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) లూటిన్ ఆక్సిజన్‌ను కలిగియున్న హైడ్రోకార్బన్

(II) బాక్టీరాయిడ్ శ్వాసక్రియను ఆక్సిజన్ నిరోధించడాన్ని 'వార్‌బర్గ్ ప్రభావం' అంటారు

(III) 'UAA' త్రికసంకేతాన్ని 'అంబర్' అంటారు

(IV) సైటోకైనిన్‌లు జీర్ణతను ఆలస్యపరచడాన్ని 'రిచ్‌మండ్-లాంగ్' ప్రభావం అంటారు

The correct answer is

ఇది సరియైన జవాబు

(1) (III), (IV) (2) (II), (III) (3) (I), (IV) (4) (I), (III)

27. Arginosuccinase is an example to

(1) Hydrolase (2) Ligase
(3) Lyase (4) Oxido-reductase

ఆర్జినోసక్సినేజ్ దీనికి ఉదాహరణ

(1) హైడ్రోలేజ్ (2) లైగేజ్
(3) లైయేజ్ (4) ఆక్సిడో-రిడక్టేజ్

28. Identify the role of lectins in the formation of root nodules in legumes.

(1) Formation of shepherd's crook
(2) Recognition of compatible *Rhizobium* by host
(3) Formation of peribacteroid membrane
(4) Formation of infection thread

లెగ్యూమ్‌లలో వేరు బుడిపెలు ఏర్పడటంలో లెక్టిన్‌ల పాత్ర గుర్తించండి

(1) షెపర్డ్స్ క్రూక్ ఏర్పరచటం
(2) ఆతిథేయి అవిరుద్ధమైన రైజోబియమ్‌ను గుర్తించడం
(3) పెరిబాక్టీరాయిడ్ త్వచం ఏర్పరచటం
(4) సంక్రమణ పోగు ఏర్పరచటం

**Rough Work**

29. **Assertion (A)** : *Azolla* is used as a biofertilizer in rice fields.
**Reason (R)** : *Azolla* contains nitrogen fixing cyanobacteria in its root nodules.

The correct answer is

(1) Both (A) and (R) are true and (R) is not the correct explanation of (A)
(2) (A) is true but (R) is false
(3) (A) is false but (R) is true
(4) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

**నిశ్చితం (A)** : అజొల్లాను వరి పొలాలలో జీవ ఎరువుగా వాడతారు.
**కారణం (R)** : అజొల్లా వేరు బుడిపెలలో నత్రజని స్థాపన చేసే సయనోబాక్టీరియమ్‌లు ఉంటాయి.

ఇది సరియైనది

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి (A)కు (R) సరియైన వివరణ కాదు
(2) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(3) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది
(4) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A)కు (R) సరియైన వివరణ

---

30. Identify the correct pair of statements from the following

(I) The attraction between two water molecules in Xylem vessels is called 'adhesion'.
(II) The number of molecules of $O_2$ absorbed is more than the number of $CO_2$ molecules released when one molecule of Triolein is completely oxidized in respiration.
(III) *Bacillus mycoides* is a nitrifying bacterium.
(IV) Continuous system of cell walls and intercellular spaces in plant tissue is called 'Apoplast'.

ఈ క్రింది వాటి నుంచి సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి :

(I) దారునాళాలలో రెండు నీటి అణువుల మధ్య ఆకర్షణ బలంను 'అసంజనం' అంటారు.
(II) శ్వాసక్రియలో ఒక అణువు ట్రయోలిన్ పూర్తిగా ఆక్సీకరణం చెందినపుడు వినియోగపడే $O_2$ అణువుల సంఖ్య విడుదల అయ్యే $CO_2$ అణువుల సంఖ్య కంటే ఎక్కువ.
(III) బాసిల్లస్ మైకాయిడిస్ ఒక నత్రీకరణ బాక్టీరియమ్.
(IV) వృక్ష కణజాలంలోని కణకవచాలు, కణాంతరావకాశాలతో ఏర్పడే సంధాయక వ్యవస్థను 'అపోప్లాస్ట్' అంటారు.

The correct answer is

ఇది సరియైన జవాబు

(1) (II), (III) (2) (III), (IV) (3) (II), (IV) (4) (I), (IV)

---

**Rough Work**

31. The number of stomata and epidermal cells in 1 $mm^2$ area of abaxial surface of the leaves of A, B, C and D plants are given below.
A,B,C మరియు D మొక్కల పత్రాల ఉపాక్షతలంలో ఒక చదరపు మి.మి. వైశాల్యంలో గల పత్రరంధ్రాల సంఖ్య మరియు బాహ్య చర్మ కణాల సంఖ్య క్రింద ఇవ్వబడినది.

| Plant<br>మొక్క | Number of Stomata<br>పత్రరంధ్రాల సంఖ్య | Number of epidermal cells<br>బాహ్య చర్మ కణాల సంఖ్య |
|---|---|---|
| A | 40 | 730 |
| B | 60 | 510 |
| C | 70 | 450 |
| D | 30 | 620 |

Identify the two plants having least stomatal index.
అత్యల్ప పత్రరంధ్ర సూచిక గల రెండు మొక్కలను గుర్తించండి.
(1) B, C (2) A, D (3) A, C (4) A, B

32. Study the following table showing the components of water potential of four cells of an actively transpiring monocot plant.
చురుకుగా భాష్పోత్సేకం జరుపుకొంటున్న ఒక ఏక దళ బీజ మొక్క నాలుగు కణాల నీటి శక్మ అంశాలు ఇవ్వబడినవి.

| Cell<br>కణం | Osmotic potential<br>ద్రవాభిసరణ శక్మం<br>(MPa) | Pressure potential<br>పీడన శక్మం<br>(MPa) |
|---|---|---|
| A | –0.9 | 0.5 |
| B | –0.8 | 0.6 |
| C | –0.6 | 0.1 |
| D | –0.7 | 0.4 |

Identify the four cells as root hair, general cortical cell, passage cell and pericyclic cells of young root respectively. (Assume symplast flow)
ఈ నాలుగు కణాలను లేత వేరు యొక్క మూల కేశం, సాధారణ వల్కల కణం, వాహక కణం మరియు పరిచక్రకణంగా వరుసలో గుర్తించండి. (సింప్లాస్ట్ చలనంగా భావించండి)
(1) B, C, D, A (2) B, D, C, A
(3) B, D, A, C (4) A, D, B, C

33. What is the total number of amino acids when the capsid of TMV contains 2130 capsomers ?
TMV కాప్సిడ్‌లో 2130 కాప్సోమిర్‌లు ఉంటే, అమైనో ఆమ్లాల మొత్తం సంఖ్య ఎంత?
(1) 336540 (2) 162622 (3) 948 (4) 387921

**Rough Work**

B

34. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Syphilis | (I) *Acetobacter* |
| (B) Pathogen of cattle | (II) *Agrobacterium* |
| (C) Crown Gall of Apples | (III) *Corynebacterium* |
| (D) Diphtheria | (IV) *Mycobacterium* |
| | (V) *Treponema* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) సిఫిలిస్ | (I) ఆసిటోబాక్టర్ |
| (B) పశువులలో వ్యాధి జనకం | (II) ఆగ్రోబాక్టీరియమ్ |
| (C) ఆపిల్‌లో క్రౌన్ గాల్ | (III) కొరినెబాక్టీరియమ్ |
| (D) డిఫ్తీరియా | (IV) మైకోబాక్టీరియమ్ |
| | (V) ట్రెపోనిమా |

The correct answer is

ఇది సరియైన జవాబు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (I) | (IV) | (II) |
| (2) | (V) | (IV) | (II) | (III) |
| (3) | (V) | (III) | (II) | (I) |
| (4) | (II) | (IV) | (V) | (III) |

35. The microelement which is an integral part of the electron carrier which transfers electrons from cyt-b-f complex to PSI is a component of

(1) Nitrate reductase
(2) Cytochrome-'C'-oxidase
(3) IAA oxidase
(4) Dinitrogenase

Cyt-b-f సంక్లిష్టం నుండి PSIకు ఎలక్ట్రాన్‌లను రవాణా చేసే ఎలక్ట్రాన్ వాహకంలో అంతర్గత భాగంగా ఉండే సూక్ష్మ మూలకం దీని అనుఘటకంగా ఉంటుంది

(1) నైట్రేట్ రిడక్టేజ్
(2) సైటోక్రోమ్ 'C' ఆక్సిడేజ్
(3) IAA-ఆక్సిడేజ్
(4) డైనైట్రోజినేజ్

Rough Work

B

36. **Assertion (A)** : Dictyostele is present in rhizome of *Pteris vittata.*
**Reason (R)** : Meristeles are scattered in the rhizome of *Pteris vittata.*
The correct answer is
(1) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(2) (A) is true but (R) is false
(3) (A) is false but (R) is true
(4) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
నిశ్చితం (A) : టెరిస్ విట్టాటా కొమ్ములో జాలాకార ప్రసరణ స్తంభం ఉంటుంది.
కారణం (R) : టెరిస్ విట్టాటా కొమ్ములో మెరిస్టీల్‌లు చెల్లాచెదురుగా ఉంటాయి.
ఇది సరియైన జవాబు :
(1) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A)కు (R) సరియైన వివరణ కాదు
(2) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(3) (A) సరియైనది కాదు (R) సరియైనది
(4) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A)కు (R) సరియైన వివరణ

---

37. What is the ratio of mitotic divisions that take place in the microspore of *Cycas* before and after liberation from the microsporangium during the development of male gametophyte ?
సైకస్ పురుష సంయోగ బీజద అభివృద్ధి సమయంలో సూక్ష్మ సిద్ధబీజాశయము నుంచి విడుదలకాక ముందూ, ఆ తరువాత సూక్ష్మ సిద్ధబీజంలో జరిగే సమ విభజనల నిష్పత్తి ఎంత?
(1) 1 : 2 (2) 2 : 1 (3) 3 : 2 (4) 1 : 1

---

38. Identify the wrong statement in relation to *Funaria.*
(1) Stomata are present in the epidermis of capsule.
(2) Spores are viable for only one year.
(3) Inner spore sac is one celled in thickness.
(4) Trabeculae connect the innermost layer of the capsule wall with the outer spore sac.
ఫ్యునేరియాకు సంబంధించి సరికాని వ్యాఖ్యను గుర్తించండి.
(1) పత్రరంధ్రాలు గుళిక బాహ్య చర్మంలో ఉంటాయి.
(2) సిద్ధబీజాలకు అంకురించగల శక్తి ఒక సంవత్సరం వరకు మాత్రమే ఉంటుంది.
(3) లోపలి సిద్ధబీజకోశం ఏక కణ మందంలో ఉంటుంది.
(4) గుళిక కుడ్యపు లోపలి పొరను, బాహ్య సిద్ధబీజ కోశాన్ని కలుపుతూ ట్రాబెక్యులే ఉంటాయి.

**Rough Work**

B

39. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Anucleate | (I) *Spirogyra* gametangium |
| (B) Uninucleate | (II) *Rhizopus* chlamydospore |
| (C) Multinucleate | (III) *Pteris* neck canal cell |
| (D) Binucleate | (IV) *Vitis* matured sieve element |
| | (V) Akinite of *Spirogyra* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) కేంద్రక రహితం | (I) స్పైరోగైరా సంయోగబీజాశయం |
| (B) ఏకకేంద్రక యుతం | (II) రైజోపస్ క్లామిడోస్పోర్ |
| (C) బహుకేంద్రక యుతం | (III) టెరిస్ కంఠకుల్యాకణం |
| (D) ద్వికేంద్రక యుతం | (IV) వైటిస్ పరిపక్వ చాలనీమూలకం |
| | (V) స్పైరోగైరా అకైనీట్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (I) | (IV) | (V) | (II) |
| (2) | (IV) | (I) | (III) | (II) |
| (3) | (I) | (III) | (II) | (IV) |
| (4) | (IV) | (I) | (II) | (III) |

40. In $F_2$ generation, 960 garden pea pods are produced during dihybrid cross due to self pollination of heterozygous parents. How many pods would be green and inflated?
విషమ యుగ్మజ జనకులలతో ఆత్మపరాగ సంపర్కం ద్వారా ద్విసంకర సంకరణంలో 960 తోట బఠాణీ ఫలాలు $F_2$ సంతతిలో ఏర్పడ్డాయి. ఎన్ని ఫలాలు ఆకుపచ్చగా నిండైనవిగా ఉంటాయి

(1) 240 (2) 180 (3) 60 (4) 540

**Rough Work**

B

## ZOOLOGY

41. In amoeboid movement, according to Goldacre and Lorsch cytoplasm solates due to
(1) Folding of protein molecules
(2) Sliding of actin molecules
(3) Sliding of myosin molecules
(4) Unfolding of protein molecules

గోల్డేకర్ మరియు లార్చ్‌ల అభిప్రాయం ప్రకారము అమీబాయిడ్ గమనంలో కణపదార్థ సొలేషన్ దేనివలన జరుగును
(1) ప్రోటీన్ అణువులు మడత పడినప్పుడు
(2) ఆక్టిన్ అణువులు జారుడు వలన
(3) మయోసిన్ అణువుల జారుడు వలన
(4) ప్రోటీన్ అణువులు మడత విడిచినప్పుడు

42. Which one of the branches of cranial nerves is not related to vagus ?
(1) Chorda tympani
(2) Cardiac depressor
(3) Recurrent laryngeal
(4) Pneumogastric

ఈ క్రింది కపాల నాడుల శాఖలలో ఏది వాగస్‌కు సంబంధించినది కాదు
(1) కార్డాటింపాని
(2) కార్డియక్ డిప్రెసార్
(3) ప్రత్యావర్తి స్వరపేటికా
(4) పుపుసజఠర

43. Match the following with reference to Taenia solium

| List-I | List-II |
|---|---|
| (A) Mehlis glands | (I) Tegument formation |
| (B) Vitelline gland | (II) Osmoregulation and excretion |
| (C) Mesenchymal cells | (III) Lubricate passage of capsules into uterus |
| (D) Flame cells | (IV) Secretion of embryophore |
| | (V) Capsule formation around zygote |

టీనియా సోలియంకు సంబంధించిన ఈ క్రింది వానిని జత కూర్చుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) మెహిలిస్ గ్రంథులు | (I) టెంగ్యుమెంట్‌ను ఏర్పరుచుట |
| (B) పీతక గ్రంథి | (II) ద్రవాభిసరణ క్రమత మరియు విసర్జన |
| (C) మీసెంకైమా కణాలు | (III) గుళికలు గర్భాశయములోనికి జారుటను సులభతరం చేయుట |
| (D) జ్వాలా కణాలు | (IV) పిండత్వచం స్రవించుటకు |
| | (V) సంయుక్త బీజం చుట్టూ కర్పర గుళిక స్రవించుట |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (V) | (I) | (II) |
| (2) | (III) | (V) | (II) | (IV) |
| (3) | (V) | (I) | (II) | (IV) |
| (4) | (IV) | (III) | (I) | (II) |

Rough Work

B

44. In the life cycle of Wuchereriae, 3rd and 4th moults of microfilaria take place in
(1) Lymph vessels of man
(2) Stomach of mosquito
(3) Salivary glands of mosquito
(4) Thoracic muscles of mosquito
ఉకరేరియా జీవిత చక్రంలో మైక్రోఫైలేరియాలు మూడవ మరియు నాల్గవ నిర్మోచనాలు ఎక్కడ జరుపుకుంటాయి
(1) మానవుని శోషరస నాళాలు
(2) దోమ జీర్ణాశయంలో
(3) దోమ లాలాజల గ్రంథులయందు
(4) దోమ ఉరఃకండరాలు

45. Which one of the following became an endangered species as a result of extinction of Raphus cucullatus ?
(1) Sideroxylon grandiflorum
(2) Chrysanthemum
(3) Cinchona
(4) Bacillus thuringiensis
రాఫస్ కుకులియేటస్ అంతరించుట వలన క్రింది వాటిలో దేనిని ముప్పువాటిల్లిన జాతిగా పరిగణిస్తారు ?
(1) సిడిరోగ్జైలాన్ గ్రాండిఫ్లోరమ్
(2) క్రైసాంథిమమ్
(3) సింకోనా
(4) బాసిల్లస్ తురింజీయనీస్

46. What is the resting membrane potential of nerve fibre ?
నాడీ తంతువు యొక్క విరామ శక్మము ఏది ?
(1) + 75 mV
(2) + 45 mV
(3) – 70 mV
(4) – 45 mV

47. Identify the correct combinations
(A) Housefly—Labellum—Pseudotrachea
(B) Moth—Labellum—Dutton's membrane
(C) Butterfly—1st Maxillae—Galea
(D) Tsetsefly—Rostrum—Haustellum
సరియైన సమ్మేళనములను గుర్తించుము
(A) ఈగ—లేబెల్లమ్—మిథ్యాశ్వాస నాళాలు
(B) మాత్—లేబెల్లమ్—డట్టన్ త్వచము
(C) సీతాకోకచిలుక—మొదటి జంభిక—గేలియాలు
(D) సీసీ ఈగ—త్రోటి—హాస్టెల్లమ్
(1) (A) & (B)
(2) (A) & (C)
(3) (B) & (C)
(4) (B) & (D)

Rough Work

48. Which of the following character is not related to Indian chain viper ?

(1) Large black rings occur in three rows on the dorsal surface of the body

(2) Subcandals are present in two rows

(3) An arrow mark (↑) is present on the head

(4) Head is triangular covered by small scales

క్రింది లక్షణాలలో ఇండియన్ చైన్ వైపర్‌కు సంబంధము లేనిది గుర్తించుము

(1) దేహ పృష్ఠతలంలో మూడు వరుసల పెద్ద నల్లని వలయాలుంటాయి

(2) అధోపుచ్ఛీయ పొలుసులు రెండు వరుసలలో ఉంటాయి

(3) తలపై బాణాకార (↑) గుర్తు ఉంటుంది.

(4) తల త్రికోణాకారంగా ఉండి చిన్న పొలుసులచే కప్పబడియుండును

---

49. Arrange the ganglia of Autonomous nervous system of Cockroach in correct sequence from anterior to posterior end

(A) Frontal ganglion

(B) Proventricular ganglion

(C) Hypocerebral ganglion

(D) Visceral ganglion

బొద్దింక స్వయం చోదిత నాడీ వ్యవస్థలో ఉండే నాడీ సంధులను పూర్వ భాగము నుండి పరభాగము వరకు వరుసక్రమమును గుర్తించుము

(A) లలాటికా నాడీ సంధి

(B) పూర్వ గ్రంధి జఠరికా నాడీ సంధి

(C) అధోమస్తిష్క నాడీ సంధి

(D) అంతరాంగ నాడీ సంధి

(1) A–C–D–B (2) A–D–C–B (3) B–C–D–A (4) B–D–A–C

---

50. Identify the typical dental formula of a Metatherian

మెటాథీరియన్ యొక్క సాధారణ దంత సూత్రమును గుర్తించుము

(1) i 5/4 c 1/1 pm 3/3 m 4/4

(2) i 3/3 c 1/1 pm 4/4 m 3/3

(3) i 4/3 c 1/1 pm 3/3 m 4/4

(4) i 4/5 c 1/1 pm 3/3 m 4/4

**Rough Work**

B

51. Both hepatic and renal portal systems are found in

(1) Fishes, Amphibians, Reptiles
(2) Amphibians, Reptiles, Mammals
(3) Reptiles, Aves, Mammals
(4) Cyclostomes, Fishes, Amphibians

కాలేయ, వృక్క నిర్వాహక వ్యవస్థలు రెండూ కలిగిన జీవులు

(1) చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు
(2) ఉభయచరాలు, సరీసృపాలు, క్షీరదాలు
(3) సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు
(4) సైక్లోస్టోములు, చేపలు, ఉభయచరాలు

---

52. Unloading of oxygen from haemoglobin is enhanced under the following conditions

(1) Increase in pH, decrease in $CO_2$, decrease in temperature
(2) Increase in pH, increase in $CO_2$, decrease in temperature
(3) Decrease in pH, increase in $CO_2$, increase in temperature
(4) Decrease in pH, decrease in $CO_2$, increase in temperature

ఈ క్రింది పరిస్థితులవలన హీమోగ్లోబిన్ నుండి ఆక్సిజన్ ఎక్కువ అధికంగా విడుదల అవుతుంది

(1) pH విలువ పెరగటం, $CO_2$ పరిమాణం తగ్గటం, ఉష్ణోగ్రత తగ్గటం
(2) pH విలువ పెరగటం, $CO_2$ పరిమాణం పెరగటం, ఉష్ణోగ్రత తగ్గటం
(3) pH విలువ తగ్గటం, $CO_2$ పరిమాణం పెరగటం, ఉష్ణోగ్రత పెరగటం
(4) pH విలువ తగ్గటం, $CO_2$ పరిమాణం తగ్గటం, ఉష్ణోగ్రత పెరగటం

---

53. Craspedote medusa is present in the following pair

(1) Aurelia and Rhizostoma
(2) Pennatula and Aurelia
(3) Rhizostoma and Corallium
(4) Physalia and Halistemma

క్రింది ఏ జత జీవులలో క్రాస్పిడోట్ రకానికి చెందిన మెడుసా ఉండును

(1) అరీలియా మరియు రైజోస్టోమా
(2) పెన్నాట్యూలా మరియు అరీలియా
(3) రైజోస్టోమా మరియు కోరాలియం
(4) ఫైసేలియా మరియు హాలిస్టెమ్మా

---

**Rough Work**

**B**

**54.** Identify the Nematodes which have various shapes of amphids but without phasmids

(1) Wuchereria and Ascaris (2) Trichinella and Greeffiella

(3) Enterobius and Ancylostoma (4) Ascaris and Ancylostoma

వివిధ ఆకారాలలో ఆంఫిడ్‌లు వుండి, ఫాస్మిడ్‌లు లేని నిమటోడా జీవులను గుర్తించుము

(1) ఉచరేరియా మరియు ఆస్కారిస్

(2) ట్రైకినెల్లా మరియు గ్రీఫియెల్లా

(3) ఎంటిరోబియస్ మరియు ఆంకైలోస్టోమా

(4) ఆస్కారిస్ మరియు ఆంకైలోస్టోమా

---

**55.** The part of Adrenal cortex which secretes cortisol is

(1) Zona faciculata (2) Zona glomerulosa

(3) Zona reticularis (4) Zona pellucida

అధివృక్క వల్కలంలో కార్టిసాల్‌ను స్రవించు భాగము

(1) జోనా ఫాసిక్యులేటా (2) జోనా గ్లోమరూలోసా

(3) జోనా రెటిక్యులారిస్ (4) జోనా పెల్యూసిడా

---

**56.** In the transverse section of Pheretima, identify the correct sequence of body wall layers from outer to inner side.

(A) Circular muscles

(B) Parietal peritoneum

(C) Epidermis

(D) Cuticle

(E) Longitudinal muscles

ఫెరిటిమా అడ్డుకోతలో దేహకుడ్యపు వివిధ పొరలు బయటి నుండి లోనికి కల సరియైన వరుసక్రమాన్ని గుర్తించుము.

(A) వలయ కండరాలు

(B) కుడ్య అంతర్వేష్టనం

(C) బాహ్యాచర్మం

(D) అవభాసిని

(E) ఆయత కండరాలు

(1) C → B → E → A → D (2) D → C → E → A → B

(3) D → C → A → E → B (4) D → B → A → E → C

---

**Rough Work**

57. **Statement (S)** : In gastropods, due to torsion mantle cavity is placed anteriorly behind and above the head.

**Reason (R)** : During larval stage, visceral mass, shell and mantle cavity are twisted upto 180° counter clockwise with respect to the head and foot.

The correct answer is

(1) Both (S) and (R) are true, and (R) is not a correct explanation to (S)
(2) (S) is correct but (R) is not correct
(3) (S) is not correct, but (R) is correct
(4) Both (S) and (R) are true, and (R) is a correct explanation to (S)

వ్యాఖ్య (S) : గాస్ట్రోపొడా జీవులయందు టార్షన్ ఫలితంగా ప్రవారకుహరం తలకు వెనుకగా పైన పూర్వ భాగంలోకి వస్తుంది.

కారణం (R) : జీవుల డింభక దశలో అంతరాంగ ద్రవ్యం, కర్పరం, ప్రవారకుహరం తలకు మరియు పాదానికి 180° వరకు అపసవ్యంగా మెలి తిరుగుతాయి.

సరియైన సమాధానము

(1) (S) మరియు (R) రెండూ నిజము, మరియు (S)కు (R) సరియైన వివరణ కాదు
(2) (S) సరియైనది కాని (R) సరియైనది కాదు
(3) (S) సరియైనది కాదు కాని (R) సరియైనది
(4) (S) మరియు (R) రెండూ నిజము, మరియు (S)కు (R) సరియైన వివరణ

---

58. Arrange the following in the ascending order of their number per cubic millimeter, present in the blood.

(A) Basophils
(B) Lymphocytes
(C) Eosinophils
(D) Neutrophils
(E) Monocytes

ప్రతి ఘన మి.మీ. రక్తంలో ఉండే కణాల సంఖ్య ఆధారంగా ఈ క్రింది వానిని ఆరోహణ క్రమంలో అమర్చండి.

(A) బేసోఫిల్స్
(B) లింఫోసైట్లు
(C) ఇసినోఫిల్స్
(D) న్యూట్రోఫిల్స్
(E) మోనోసైట్లు

(1) A → C → B → D → E
(2) C → A → D → E → B
(3) C → A → D → B → E
(4) A → C → E → B → D

**Rough Work**

**59.** In Eukaryotes, which of the following genes synthetize heterogenous nuclear RNA (hn RNA) ?

(1) Holandric genes (2) Split genes (3) A-gene (4) Z-genes

నిజ కేంద్రక జీవులలో విషమ జాతీయ కేంద్రక RNAను (hn RNA) సంశ్లేషణ చేయు జన్యువులు ఏవి?

(1) హోలాండ్రిక్ జన్యువులు (2) స్ప్లిట్ జన్యువులు (3) A-జన్యువు (4) Z-జన్యువులు

---

**60.** Match the correct pairs in List-I and List-II with reference to Pheretima

ఫెరిటిమాకు సంబంధించిన పట్టిక Iను మరియు పట్టిక IIను జతపరుచుము

**List-I**

(A) Pharyngeal Nephridia

(B) Stomach

(C) Anterior loops

(D) Male genital apertures

**List-II**

(I) $14^{th}$ segment

(II) $18^{th}$ segment

(III) $9^{th}$ to $14^{th}$ segments

(IV) $4^{th}$, $5^{th}$ and $6^{th}$ segments

(V) $10^{th}$ and $11^{th}$ segments

**పట్టిక-I**

(A) గ్రసనీయ వృక్కాలు

(B) జీర్ణాశయము

(C) పూర్వ శిక్యాలు

(D) పురుష జనన రంధ్రాలు

**పట్టిక-II**

(I) 14వ ఖండితం

(II) 18వ ఖండితం

(III) 9 నుంచి 14 వరకు ఖండితాలు

(IV) 4, 5 మరియు 6వ ఖండితాలు

(V) 10 మరియు 11వ ఖండితాలు

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (I) | (V) | (III) |
| (2) | (I) | (III) | (II) | (V) |
| (3) | (V) | (IV) | (III) | (I) |
| (4) | (IV) | (III) | (V) | (II) |

**Rough Work**

61. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Simple squamous epithelium | (I) Ureters |
| (B) Simple cuboidal epithelium | (II) Epididymis |
| (C) Non-ciliated simple columnar epithelium | (III) Lining of alveoli of lungs |
| (D) Transitional epithelium | (IV) Lining of Thyroid vesicles |
| (E) Pseudostratified non-ciliated columnar epithelium | (V) Mucosa of stomach and intestine |

క్రింది వానిని జతకూర్చుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) సరళ శల్కల ఉపకళ | (I) మూత్ర నాళాలు |
| (B) సరళ ఘనాకార ఉపకళ | (II) ఎపిడిడైమిస్ |
| (C) శైలికా రహిత సరళ స్తంభాకార ఉపకళ | (III) ఊపిరితిత్తులలోని వాయుకోశాలను ఆవరించే ఉపకళ |
| (D) పరివర్తన ఉపకళ | (IV) థైరాయిడ్ కోశాలను ఆవరించే ఉపకళ |
| (E) మిథ్యాస్తరితశైలికా రహిత స్తంభాకార ఉపకళ | (V) జీర్ణాశయం మరియు పేగులోని శ్లేష్మస్తరం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) | (E) |
|---|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (V) | (I) | (II) |
| (2) | (I) | (II) | (IV) | (III) | (V) |
| (3) | (V) | (III) | (II) | (IV) | (I) |
| (4) | (II) | (IV) | (III) | (V) | (I) |

Rough Work

62. What is the duration of one cardiac cycle in man when the heart beats for 75 times per minute?

(1) 0.3 seconds (2) 0.4 seconds (3) 0.8 seconds (4) 0.5 seconds

మానవుని గుండె నిముషానికి 75 సార్లు స్పందిస్తే ఒక హార్థిక వలయం ఎంత సమయంలో పూర్తవుతుంది?

(1) 0.3 సెకండ్లు (2) 0.4 సెకండ్లు (3) 0.8 సెకండ్లు (4) 0.5 సెకండ్లు

---

63. Identify the correct sequence of events with reference to conjugation of vorticella

(A) Amphimixis (B) Disappearance of macronucleus

(C) Attachment of the conjugants (D) Post conjugation fissions

(E) Prezygotic nuclear divisions (F) Postzygotic nuclear divisions

వర్టిసెల్లా సంయుగ్మమునకు సంబంధించిన ఈ క్రింది ఇవ్వబడిన చర్యల సరియైన వరుసక్రమమును గుర్తించుము.

(A) ఉభయ మిశ్రణం (B) స్థూలకేంద్రక అదృశ్యం

(C) సంయుగ్మకాల కలయిక (D) సంయుగ్మపర విచ్ఛిత్తులు

(E) సంయుక్త కేంద్రక పూర్వ విభజనలు (F) సంయుక్త కేంద్రక ఉత్తర విభజనలు

(1) C → B → A → E → D → F (2) C → B → E → A → F → D

(3) F → A → D → B → C → E (4) F → D → A → E → B → C

---

**Rough Work**

B

64. Match the following

**List-I**

(A) Conjugate vaccine
(B) Toxoid vaccine
(C) Attenuated whole agent vaccine
(D) Inactivated whole agent vaccine

**List-II**

(I) Human papilloma virus
(II) Haemophilus influenzae
(III) Bubonic plague
(IV) Yellow fever
(V) Diphtheria

క్రింది వానిని జతపరుచుము

**పట్టిక-I**

(A) కాంజుగేట్ వాక్సిన్
(B) టాక్సాయిడ్ వాక్సిన్
(C) ఎటెన్యూవేటెడ్ హోల్ ఏజంట్ వాక్సిన్
(D) ఇన్‌ఆక్టివేటెడ్ హోల్ ఏజంట్ వాక్సిన్

**పట్టిక-II**

(I) హ్యూమన్ ప్యాపిలోమా వైరస్
(II) హీమోఫిల్లస్ ఇన్‌ఫ్లూయంజా
(III) బ్యుబోనిక్ ప్లేగు
(IV) పచ్చ జ్వరం
(V) డిఫ్తీరియా

The correct answer is
ఇది సరియైన సమాధానం

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (I) | (IV) | (V) | (II) |
| (2) | (II) | (V) | (IV) | (III) |
| (3) | (I) | (II) | (III) | (V) |
| (4) | (II) | (III) | (I) | (IV) |

65. In birds, Foramen triosseum is present at the junction of

(1) Clavicle, scapula, corocoid
(2) Scapula, carina, furcula
(3) Scapula, corocoid, synsacrum
(4) Clavicle, synsacrum, furcula

పక్షులలో అస్థిత్రయ రంధ్రం ఈ క్రింది ఎముకలు కలిసే చోట ఉంటుంది

(1) జత్రుక, అంసఫలకము, అంసతుండము
(2) అంసఫలకము, కారినా, ఫర్కులా
(3) అంసఫలకము, అంసతుండము, అనుత్రికము
(4) జత్రుక, అనుత్రికము, ఫర్కులా

Rough Work

B

66. Identify the two small apertures present in the **auditory capsule** of rabbit

(1) Foramen magnum and foramen ovale
(2) Foramen ovale and fossa ovalis
(3) Fenestra ovalis and obturator foramen
(4) Fenestra ovalis and fenestra rotunda

కుందేలు శ్రవణగుళికలలో ఉండే రెండు చిన్న రంధ్రాలను గుర్తించండి

(1) మహావివరం మరియు ఫోరామిన్ ఒవేల్
(2) ఫోరామిన్ ఒవేల్ మరియు ఫోసా ఒవాలిస్
(3) అండసుషిరం మరియు అబ్టురేటర్ ఫోరామిన్
(4) అండ సుషిరం మరియు రోటండా సుషిరం

---

67. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Founder effect | (I) Long necked giraffes |
| (B) Bottleneck effect | (II) Heterozygous for sickle cell anaemia |
| (C) Genetic load | (III) Pitcairn Island human population |
| (D) Directional selection | (IV) Polydactylic dwarf individuals |
| | (V) Sunflower population in california |

క్రింది వానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) స్థాపక జీవుల ప్రభావం | (I) జిరాఫీలలోని పొడవైన మెడ |
| (B) బాటిల్ నెక్ ప్రభావం (అవరోధ ప్రభావం) | (II) విషయ యుగ్మజ స్థితిలోని సికిల్‌సెల్ అనీమియా |
| (C) జన్యు భారం | (III) పిట్‌కేయిర్న్ ద్వీపంలోని మానవ జనాభా |
| (D) దిశాయుత వరణం | (IV) ఎక్కువ అంగుళ్యాలను కలిగిన పొట్టివారు |
| | (V) కాలిఫోర్నియాలోని పొద్దు తిరుగుడు మొక్కల జనాభా |

The correct answer is
ఇది సరియైన సమాధానం

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (II) | (V) | (III) |
| (2) | (II) | (I) | (III) | (IV) |
| (3) | (V) | (IV) | (II) | (III) |
| (4) | (III) | (IV) | (II) | (I) |

---

**Rough Work**

**68.** Of the following statements about 'Antibodies' and 'antigens', choose the correct set

(I) An antibody consists of four identical light (L) chains, and two identical heavy (H) chains.

(II) The stem 'Y' of antibody is called '$F_{ab}$' fragment.

(III) The stem of antibody and lower part of the arms constitute the 'constant' (C) region.

(IV) The portion of the antigen to which an antibody binds is called epitope.

'ప్రతి దేహాలకు' మరియు 'ప్రతి జనకాలకు' సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యలలో సరియైన జతను ఎంచుకొనుము

(I) ఒక ప్రతి దేహంలో నాలుగు సర్వసమాన తేలికపాటి (L) గొలుసులు మరియు రెండు సర్వసమాన భార (H) గొలుసులు ఉంటాయి.

(II) ప్రతి దేహం Yలోని కాడ భాగాన్ని $F_{ab}$ ఖండం అంటారు.

(III) ప్రతి దేహంలోని కాడ భాగం, బాహువుల క్రింది భాగాలు కలసి స్థిర (C) ప్రాంతాన్ని ఏర్పరుస్తాయి.

(IV) ప్రతిదేహానికి బంధితమయ్యే ప్రతిజనకపు భాగాన్ని ఎపిటోప్ అంటారు.

The correct match is

సరియైన జత

(1) (II) and (IV) (2) (I) and (III) (3) (III) and (IV) (4) (I) and (II)

**69.** Identify the tumour suppressor genes from the following :

(1) Oncogenes (2) $P^{53}$ genes

(3) Pseudogenes (4) SRY genes

క్రింది వానిలో ట్యూమర్ సప్రెస్సర్ జన్యువులను గుర్తించుము

(1) ఆంకో జన్యువులు (2) $P^{53}$ జన్యువులు

(3) మిథ్యాజన్యువులు లేదా సూడో జన్యువులు (4) SRY జన్యువులు

**70.** Choose the wrong statement with reference to Mutation theory :

(1) Mutations are cumulated over generations

(2) There are no intermediate stages in the course of evolution

(3) Mutants are markedly different from parents

(4) Mutations are subjected to natural selection

ఉత్పరివర్తన సిద్ధాంతానికి సంబంధించిన వ్యాఖ్యలలో సరికాని వ్యాఖ్యను గుర్తించుము :

(1) ఉత్పరివర్తనాలు సంతాన తరాలలో సంచితం అవుతాయి

(2) పరిణామక్రమంలో ఏ విధమైన మాధ్యమిక దశలు ఉండవు

(3) ఉత్పరివర్తనాలు వాటి తల్లిదండ్రుల నుంచి ప్రస్ఫుటమైన భేదాన్ని చూపుతాయి

(4) ఉత్పరివర్తనాలు ప్రకృతివరణానికి గురౌతాయి

**Rough Work**

B

71. Which of the following hormones regulate solute reabsorption during urine formation in Rabbit ?

(1) Antidiuretic hormone and Angiotensin I

(2) Angiotensin III and Angiotensin I

(3) Nor-epinephrin and Epinephrin

(4) Angiotensin II and Aldosterone

కుందేలులో మూత్రం ఏర్పడుటలో ఈ క్రింది ఏ హార్మోన్లు ద్రావితాల శోషణను నియంత్రిస్తాయి?

(1) ఏంటీ డయూరెటిక్ హార్మోను మరియు ఆంజియోటెన్సిన్ I

(2) ఆంజియోటెన్సిన్ III మరియు ఆంజియోటెన్సిన్ I

(3) నార్ ఎపినెఫ్రిన్ మరియు ఎపినెఫ్రిన్

(4) ఏంజియోటెన్సిన్ II మరియు ఆల్డోస్టిరోన్

---

72. In ECG a prolonged PR interval indicates

(1) Hyperkalaemia and hypokalaemia

(2) Myocardial ischemia and hyperkalaemia

(3) Cardiac arrhythmia and hypokalaemia

(4) Coronary artery disease and rheumatic fever

ECGలో దీర్ఘ PR అంతర కాల వ్యవధి దేనిని సూచిస్తుంది

(1) హైపర్‌కెలేమియా మరియు హైపోకెలేమియా

(2) మయోకార్డియల్ ఇషిమియా మరియు హైపర్‌కెలేమియా

(3) హృదయ ఎరిథ్మియా మరియు హైపోకెలేమియా

(4) కరోనరి ఆర్టరీ డిసీజ్ మరియు ర్యుమాటిక్ జ్వరం

---

73. Identify the organisms that belong to the benthos of lake ecosystem

(1) Gerris and Beetles

(2) Chironomid larvae and red annelids

(3) Daphnia and Notonecta

(4) Ranatra and Copepods

సరస్సు జీవావరణ వ్యవస్థలో బెంథాస్‌కు చెందిన జీవులను గుర్తించుము

(1) గెర్రాస్ మరియు బీటిల్స్

(2) కైరినోమిడ్ డింభకాలు మరియు ఎర్ర అనిలిడ్లు

(3) ఢాఫ్నియా మరియు నోటోనెక్టా

(4) రానాట్రా మరియు కోఫిపాడ్స్

---

**Rough Work**

74. **Statement (S)** : After implantation, the uterine myometrium undergoes changes to become 'decidua' in Rabbit.

**Reason (R)** : The placenta of rabbit is described as deciduous type.

The correct answer is

(1) Both (S) and (R) are true and (R) is not a correct explanation to (S)
(2) (S) is correct, but (R) is not correct
(3) (S) is not correct, but (R) is correct
(4) Both (S) and (R) are true and (R) is a correct explanation to (S)

**వ్యాఖ్య (S)** : కుందేలులో ప్రతిస్థాపన అనంతరం గర్భాశయ మయోమెట్రియం మార్పులు చెంది మావి (decidua)గా ఏర్పడును.

**కారణము (R)** : కుందేలులో జరాయువును పాతుకీ (deciduous) రకానికి చెందినదిగా వర్ణించారు.

సరియైన సమాధానము

(1) (S) మరియు (R) రెండూ నిజము, మరియు (S)కు (R) సరియైన వివరణ కాదు
(2) (S) సరియైనది, కాని (R) సరియైనది కాదు
(3) (S) సరియైనది కాదు, కాని (R) సరియైనది
(4) (S) మరియు (R) రెండూ సరియైనవి, (S)కు (R) సరియైన వివరణ

---

75. **Statement (S)** : Non-disjunction is the failure of paired chromosomes to segregate during the metaphase of meiotic divisions of gametogenesis.

**Reason (R)** : Non-disjunction results in production of abnormal gametes.

The correct answer is

(1) Both (S) and (R) are true and (R) is not a correct explanation to (S)
(2) (S) is correct but (R) is not correct
(3) (S) is not correct but (R) is correct
(4) Both (S) and (R) are true and (R) is a correct explanation to (S)

**వ్యాఖ్య (S)** : సంయోగ బీజోత్పాదన సమయంలో క్షయకరణ విభజన యొక్క మధ్యస్థ దశలో క్రోమోజోములు అలీనత చెందకపోవడాన్ని అవియోజనం అంటారు.

**కారణం (R)** : అవియోజనం వల్ల అసామాన్య సంయోగ బీజాలు ఏర్పడుతాయి.

సరియైన సమాధానము

(1) (S) మరియు (R) రెండూ సరియైనవి, మరియు (S)కు (R) సరియైన వివరణ కాదు
